ప్రజాశక్తి
ఆదివారం 7 మే 2023
5
విజయనగరం

ఏ రోజు పని ఆరోజే చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం

వైద్యాధికారులు ఏ రోజు పని ఆ రోజే చేయాలని, ఎక్కడ అంతరం ఏర్పడినా సహించేది లేదని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. శనివారం వైద్యాదికారులతో నెలవారీ సమీక్ష చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీలు, పాలిచ్చు తల్లులు, శిశువుల ఇమ్యునిటీ, ఆరోగ్యం పై తనిఖీలు, నివేదికలు రోజు వారీ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, పెండింగ్ కనపడితే వెంటనే ఛార్జ్ మెమో ఇస్తానని తెలిపారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కు వచ్చే వారి సంఖ్య పెరగాలని, గ్రామం లో ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు. వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు.`స్థిర అభివద్ధి లక్ష్యాల లో వైద్యం లోనే ఎక్కువ సూచీలు ఉన్నాయని, వాటి లక్ష్యాలను సాధించాలని అన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఒ రమణకుమారి, జిల్లా ఆరోగ్య శ్రీ అధికారి, డిఐఒ తదితరులు పాల్గొన్నారు.

బాలికలదే పైచేయి

ఎస్ఎస్ఎం కార్తికేయ (595)

ఆదిరెడ్డి శ్రీనిధి (594)

ఎ.జోషి రామన్ (594)

ఎల్. సాయిచరిత (594)

- టెన్త్ ఫలితాల్లో జిల్లాకు 7 స్థానం
- అత్యధికంగా 595 మార్కులు
- 53 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. అత్యధికంగా 595 మార్కులు ఒకరు, 594 మార్కులతో ఐదుగురు విద్యార్థులు జిల్లాలో టాపర్స్‌గా నిలిచారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 76.66 శాతం ఫలితాలు సాధించి విజయనగరం జిల్లా 7వ స్థానంలో నిలిచింది. గత ఏడాది ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచిన విజయనగరం.. జిల్లాల విభజన తర్వాత 7వ స్థానంలో నిలిచింది.జిల్లా మొత్తంగా 53 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. కొత్తగా ఏర్పడిన మన్యం జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం గమనార్హం.

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లాలో మొత్తం 24,040 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 18,430మంది ఉత్తీర్ణత సాధించి 76.66శాతం నమోదు చేశారు. బాలురు 12,242 మంది పరీక్షకు హాజరు కాగా, 9145 మంది (74.70శాతం), బాలికలు 11,798మంది పరీక్షకు హాజరు కాగా 9285 (78.70శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. విజయనగరంలోని భాష్యం పాఠశాల విద్యార్థి ఎస్ఎస్ఎం కార్తికేయ 595 మార్కులతో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవగా, నారాయణ పాఠశాలలకు చెందిన ఆదిరెడ్డి శ్రీనిధి , డి.శ్రీకర్, ఎల్.సాయి చరిత, ఎ.జోషి రామన్, శ్రీచైతన్య పాఠశాల (రింగ్‌రోడ్డు) విద్యార్థి కాంద్రేగుల నిధి 594మార్కులు చొప్పున సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. శ్రీచైతన్య పాఠశాలకు చెందిన ఎన్.కాశ్వీరావు 593 మార్కులతో మూడో స్థానంలో నిలిచాడు.

ఈఏడాది ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలలు మెరుగైన ఉత్తీర్ణత సాధించాయి. ఈ ఏడాది ఫలితాల్లో 13 మోడల్ స్కూల్స్ నుంచి 1224 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 1108 మంది ఉత్తీర్ణులై, 90.52 శాతం ఫలితాలు నమోదు చేశారు. గత ఏడాది 92.57 శాతం నమోదు చేయగా ఈఏడాది 2 శాతం ఫలితాలు తగ్గాయి. గురుకుల పాఠశాలల నుంచి 598 మందికి 566 మంది ఉత్తీర్ణులై 94.65 శాతం నమోదు చేశారు. గత ఏడాది కంటే ఒక్క శాతం ఫలితాలు మెరుగు పడ్డాయి. సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్ నుంచి 624 మందికి 456 మంది ఉత్తీర్ణులై 73.55 శాతం ఫలితాలు నమోదు చేశారు. గత ఏడాది కంటే 3 శాతం ఫలితాలు పెరిగాయి. 26 కెజివివి పాఠశాలలు నుంచి 1040 మందికి 779 మంది ఉత్తీర్ణులై 74.9 శాతం సాధించారు. 212 ఎంపిపి, జెడ్‌పి హైస్కూళ్లనుంచి 12841 మంది పరీక్ష రాయగా 8810 మంది ఉత్తీర్ణులై 68.61 శాతం నమోదు చేశారు. గత ఏడాది 71.45 శాతం నమోదైంది. 5 మున్సిపల్ స్కూళ్ల నుంచి 770 మందికి 449 మంది ఉత్తీర్ణులై 55.71 శాతం ఫలితాలు సాధించారు. గత ఏడాది లో 59 శాతం కంటే తక్కువ నమోదైంది. 7 ప్రభుత్వ హైస్కూల్స్ నుంచి 724 మంది పరీక్ష రాయగా 438 మంది ఉత్తీర్ణులై 60.5శాతం సాధించారు. గత ఏడాది కంటే 2 శాతం ఎక్కువ సాధించారు. 7 గిరిజన ఆశ్రమ పాఠశాలల నుంచి 194 మందికి 124 మంది ఉట్టర్ణలై 63.98 శాతం ఫలితాలు సాధించారు. మూగ, చెవిటి పాఠశాల నుంచి 93.55 శాతం, బ్లైండ్ స్కూల్ నుంచి 68.75 శాతం ఫలితాలు సాధించారు.

ప్రైవేటు పాఠశాలల్లో 94.75శాతం ఉత్తీర్ణత

137 ప్రైవేటు పాఠశాలల నుంచి 5847 మందికి 5540 మంది ఉత్తీర్ణులై 94.75 శాతం ఫలితాలు సాధించారు. గత ఏడాదితో పోలిస్తే నాలుగు శాతం ఎక్కువఫలితాలు నమోదయ్యాయి.

5 బిసి వసతి గృహాల్లో 100 శాతం ఉత్తీర్ణత

వెనుక బడిన తరగతుల సంక్షేమ వసతి గృహ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. మొత్తం 32 వసతి గృహాల నుంచి 351 మంది పరీక్షలకు హాజరు కాగా 258 మంది ఉత్తీర్ణులై 73.50 శాతం ఫలితాలు సాధించారు. 17మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు తెచ్చుకున్నారు. అత్యధికంగా అలుగోలు వసతి గృహ విద్యార్థి 575 మార్కులు సాధించాడు. మరో 16 మందికి 500 పైగా మార్కులు వచ్చాయి. ఫస్ట్ క్లాస్ లో162 మంది, ద్వితీయ శ్రేణి లో 67 మంది, తృతీయ స్థానంలో 29 మంది ఉత్తీర్ణులయ్యారు. బోనంగి, గంట్యాడ, మొయిద, పెద తాడివాడ, చీపురుపల్లి వసతి గృహాల్లో 100 శాతం ఫలితాలు సాధించారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్దులకు జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి యశోధనరావు అభినందనలు తెలిపారు.

2 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 2 నుంచి 10వ తేదీ వరకు జరుగుతాయని డిఇఒ బి.లింగేశ్వరరెడ్డి తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఈనెల 7 నుంచి 17వ తేదీలోగా అపరాధ రుసుము లేకుండా, అపరాధ రుసుముతో 22వ తేదీ లోగా ఫీజును సంబంధింత హెచ్ఎంలకు చెల్లించాలని తెలిపారు. రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసే విద్యార్థులు సబ్జెక్టుకు రూ.500 చొప్పున సిఎఫ్ఎంఎస్ చలానా ద్వారా ఫీజు చెల్లించి చలానాతో పాటు హాల్ టిక్కెట్‌ను జతపర్చి హెచ్ఎంల సంతకంలో కోటలోని స్ట్రాంగ్‌రూమ్‌కు ఈనెల 13లోగా అందజేయాలని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కోసం సబ్జెక్టుకు వెయ్యి రూపాయలు చెల్లించి స్ట్రాంగ్‌రూమ్‌లో అందజేయాలని పేర్కొన్నారు.

53 పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత

జిల్లాలోని 13 ప్రభుత్వ పాఠశాలలు, 40 ప్రైవేటు పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఏడు జిల్లా పరిషత్, మూడు గురుకుల పాఠశాలలు, ఒక కెజిబివి, 1 అంధుల పాఠశాల, 1 మూగ చెవిటి పాఠశాల ఉన్నాయి. 40 ప్రైవేటు పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి మూడు స్థానాల్లో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులే వారే ఉన్నారు.



కుమార్తెకు స్వీటు తినిపిస్తున్న డాక్టర్ రామారావు దంపతులు

సుమేధకు 593 మార్కులు

విశాఖలోని కొమ్మాది శ్రీచైతన్య పాఠశాలకు చెందిన పి.సుమేధ జయ 593 మార్కులు సాధించింది. ఆమె తండ్రి పిఎస్‌వి రామారావు నగరంలోని తిరుమల -మెడికోవర్ ఆస్పత్రిలో ఐసియు విభాగం వైద్యులు కాగా, తల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయరాలిగా విధులు నిర్వహిస్తున్నారు. మంచి మార్కులు సాధించిన కుమార్తెను అభినందించారు.

డి.శ్రీకర్ (594)

కె.నిధి (594)

శ్రీనిధికి 594 మార్కులు

నగరంలోని తోటపాలెం షిర్డీకాలనీకి చెందిన ఆదిరెడ్డి శ్రీనిధి టెన్త్ ఫలితాల్లో 594 మార్కులు సాధించి జిల్లాలో రెండోస్థానంలో నిలిచింది. నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలలో చదుకున్న శ్రీనిధి తాను ఐఐటి కంప్యూటర్ సైన్సు సాధించాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. తల్లిదండ్రులు అవతారం నాయుడు ప్రైవేటు ఉద్యోగం కాగా, తల్లి యమున గృహిణి. కుమార్తె మంచి మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేకాధికారి సురేష్‌కుమార్

తుపాను పట్ల అప్రమత్తం

- పరీక్షల్లో తప్పితే కుంగిపోనక్లర్లేదు
- జిల్లా ప్రత్యేకాధికారి సురేష్ కుమార్

ప్రజాశక్తి-విజయనగరం

బంగాళాఖాతంలో తుపాను ఏర్పడే అవకాశం వున్నందున జిల్లాలో ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు సంభవించకుండా అన్ని శాఖల అధికారులు వచ్చే నాలుగు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ ఆదేశించారు. తుపానుల వల్ల ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా వుండాలన్నారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌లతో కలసి జిల్లా అధికారులతో తుపాను సహాయక చర్యలపై సమీక్షించారు. జిల్లాలో ప్రస్తుతం ఎలాంటి పంటనష్టాలు నమోదు కానప్పటికీ రానున్న రోజుల్లో భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినకుండా రైతులను అప్రమత్తం చేయాలన్నారు. వరి, మొక్కజొన్న తదితర పంటలు ఏ దశలో వున్నదీ వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తడిచిన ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నందున రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మత్స్యకారులు ఎవరూ సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా చూడాలన్నారు.

విద్యార్థులూ ప్రాణాలు తీసుకోవద్దు

పరీక్షల్లో తప్పినంత మాత్రాన ఏమీ కాదని, ఇంకా ఎంతో జీవితం వుందని తమ విలువైన ప్రాణాలు తీసుకోవద్దని పాఠశాల విద్య కమిషనర్ సురేష్ కుమార్ విద్యార్థులకు హితవు పలికారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు పరీక్ష తప్పినంత మాత్రాన వారిని ఒత్తిడికి గురిచేయకుండా వారిని ఓదార్చి మళ్లీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా ఒప్పించాలన్నారు. ఈ ఏడాది మండల స్థాయిలోనే స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేసి విద్యాకానుక కిట్లను పంపిణీకి ఏర్పాట్లు చేస్తామన్నారు. జూన్ 10నాటికే అన్ని స్కూళ్లకు కిట్‌లు చేరేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రజల్లోకి విస్తతంగా తీసుకువెళ్లేందుకు చర్యలు చేపట్టాలని డిఎంహెచ్‌ను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఒ ఎం.గణపతిరావు, సిపిఒ బాలజీ, ఆర్‌డిఒలు ఎం.వి.సూర్యకళ, బి.శేషశైలజ, ఎం.అప్పారావు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిపిఎం బి.సుదర్శనదొర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పెన్షనర్ల ఇకెవైసికి 8 నుంచి స్పెషల్ డ్రైవ్

జిల్లా ఖజనా అధికారి ఆర్ఎయస్ కుమార్

ప్రజాశక్తి-విజయనగరం

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫింఛనుదారులందరు ఇకెవైసి తప్పనిసరిగా ఈనెల 12లోగా పూర్తి చేసుకోవాలని జిల్లా ఖజనా, లెక్కల అధికారి ఆర్ఎయస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫింఛనుదారులు ఇకెవైసి పూర్తిచేసేందుకు ఈనెల 8 నుంచి 12వ తేది వరకు జిల్లాలో అన్ని ఉప ఖజానా కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇకెవైసి నిమిత్తం తమ వెంట సిఎఫ్ఎంఎస్ ఐడి నెంబరు, ఆధార్ కార్డ్, పెన్షను బ్యాంకు అక్కౌంటు పాస్ బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ ఫోను నెంబరు తీసుకొచ్చి ఉప ఖజానా కార్యాలయ సిబ్బందిని గాని, స్పెషల్ డ్రైవ్ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ఎం.ఆదినారాయణ, ఉప ఖజానా అధికారి మొబైల్ నెంబరు 8017526534, 7337435578, 8019526534 లకు సంప్రదించాలని తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయవ్యవస్థ పాత్ర కీలకం

ప్రజాశక్తి-విజయనగరం

ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని, దాని ప్రాధాన్యత, ప్రాముఖ్యత కేశవానంద భారతి కేసులో వెలువడిన తీర్పు ద్వారా సుస్పష్టం అయ్యిందని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ ప్రథమ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.సత్యనారాయణ పేర్కొన్నారు. రాజ్యాంగం అంటే రాతి బొమ్మ కాదని.. భారతీయుల ఆత్మ అని అవసరానికి అనుగణంగా మారితేనే దాని ప్రాభవం, గౌరవం మరింత పెరుగుతాయని అన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మార్పులు చేర్పులు చేసుకుంటేనే ప్రయోజనాలు అందరికీ అందుతాయని అభిప్రాయపడ్డారు. కేశవానంద భారతి కేసుకు సంబంధించి 1973లో వెలువడిన తీర్పు అనంతరం వచ్చిన ఎన్నో తీర్పులకు ఆధారమైందని, యువ న్యాయవాదులకు, న్యాయమూర్తులకు మార్గదర్శిగా నిలిచిందని పేర్కొన్నారు. కేశవానంద భారతి కేసు 50 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టులో శనివారం ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు.రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని మార్చకుండా తగినన్ని సార్లు సవరణలు తీసుకురావొచ్చనే అంశంపై తీర్పు వెలువడిందని, అనంతరం భారత రాజ్యాంగానికి పూర్తి స్థాయిలో సరైన రక్షణ లభించిందని అన్నారు. సంబంధిత తీర్పు భారత న్యాయ వ్యవస్థపై, పరిపాలనా వ్యవస్థపై అత్యంత ప్రభావం చూపించిందన్నారు. ఎందరో మహానుభావులు, మేధావులు ఎంతో శ్రమించి భారత రాజ్యాంగాన్ని రచించారని.. దాన్ని గౌరవించి అనుసరించాల్సిన నైతికత ప్రజలపై ఉందని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ దశదిశా మారింది..

కేశవానంద భారతి కేసుకు సంబంధించిన తీర్పుతో ప్రజాస్వామ్య వ్యవస్థ దశదిశా మారిందని జిల్లా జడ్జి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. భారత న్యాయ వ్యవస్థ రాజ్యాంగానికి రక్షణ కవచంలా పని చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా జడ్జి, ఇతర జడ్జిల చేతుల మీదుగా ప్రొఫెసర్ వై.సత్యనారాయణను సన్మానించారు. సదస్సులో ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఎం. మీనాదేవి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్. దామోదర్ రామ మోహన్ రావు, సీనియర్ అడ్వకేట్ ఐ. సురేష్, బార్ కౌన్సిల్ మాజీ ఛైర్ పర్సన్ కెవి తమన్నశెట్టి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. నాగమణి, సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ కుమారి, సీనియర్ న్యాయవాదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విసి సత్యనారాయణను సన్మానిస్తున్న జిల్లాజడ్జి సాయి కల్యాణచక్రవర్తి

వైద్య మౌలిక వసతుల సంస్థ ఇఇ సత్యప్రభాకర్ బదిలీ

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లాలో గత రెండున్నరేళ్ల కాలంలో ఎం.సత్యప్రభాకర్ వైద్య ఆరోగ్య మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక ఇంజనీర్‌గా యీ రంగంలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రశంసనీయమైన సేవలందించారని పలువురు జిల్లాస్థాయి ఉన్నతాధికారులు కొనియాడారు. శ్రీకాకుళం జిల్లాకు బదిలీపై వెళుతున్న వైద్య మౌళిక వసతుల సంస్థ ఇఇ సత్యప్రభాకర్‌ను శనివారం ఎపిఎంఐడిసి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాకు ఆయన అందించిన సేవలను పలువురు ఉన్నతాధికారులు గుర్తుచేసుకున్నారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా మన జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు జాతీయ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు సాధించడంలో ఆయన కృషి ఎంతో వుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల పేర్కొన్నారు. ఆసుపత్రుల భవనాల నిర్మాణం, వసతులు సమకూర్చడంలో కృషి చేశారని డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్‌వి రమణ కుమారి అన్నారు. ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.గౌరీశంకర్, సూపరింటెండెంట్ డా.ఎస్.అప్పల నాయుడు, డిపిఆర్ఒ డి.రమేష్ ఆయన సేవలను కొనియాడారు.

సత్య ప్రభాకర్‌ను సన్మానిస్తున్న డిఎంహెచ్ఎం, మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్



గుర్లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుర్ల

మండలంలో జమ్ములో శనివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులు నుండి నష్ట పోకుండా ఉండేందుకు ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేస్తుందన్నారు. రైతు భరోసా కేంద్రాలు ద్వారా పంటలను కొనుగోలు చేస్తున్నా మన్నారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్విని యోగం చేసుకోవాల న్నారు. అధికారుల లెక్కల ప్రకారం మండలంలో 4,800 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉందన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దత్తు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సీర అప్పలనాయుడు, వైసిపి పలాస నియోజకవర్గ పరిశీలుకులు కెవి సూర్యానారాయణ రాజు మండల నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, గ్రామ సర్పంచ్ గొర్లి నరసింహ మూర్తి, జమ్ము పేట సర్పంచ్ కె వరలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

గజపతినగరం : మండలంలోని తుమ్మికాపల్లిలో రైతు భరోసా కేంద్రం వద్ద మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ సంచాలకులు కె.మహారాజన్ ప్రారంభించారు. మొక్కజొన్న కనీస మద్దతు ధర రూ.1962 నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గార తవుడు, తుమ్మికపల్లి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, మండల వ్యవసాయధికారి ధనలక్ష్మి, సర్పంచ్ బెల్లాన త్రినాథ రావు, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

8న మహిళా పార్కు ప్రారంభం : కమిషనర్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 8వ తేదీన మహిళా పార్కును ప్రారంభిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. శ్రీరాములు నాయుడు వెల్లడించారు. ఈ మేరకు శనివారం పార్కులో పూర్తయిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రారంభోత్సవం నాటికి సర్వం సిద్ధం కావాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో అలనాటి ప్రకాశం పార్కును అభివృద్ధి చేసి మహిళల కోసం ప్రత్యేకంగా వివిధ రకాల పరికరాలను, సదుపాయాలను కల్పించి మహిళా పార్కుగా నామకరణం చేసి ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈనెల 8న విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె రోజా, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేతుల మీదుగా పార్కును ప్రారంభించి, మహిళలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. మహిళల కోసం ప్రత్యేకించి ఈతకొలను (స్విమ్మింగ్ పూల్) వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునేందుకు క్రీడా సామాగ్రి, రైన్ డాన్స్ కోసం ఏర్పాట్లను చేశామన్నారు. కేవలం మహిళలకే ఈ పార్కులో ప్రవేశం ఉంటుందని తెలిపారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎసిపి మధుసూధనరావు, డిఇ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

ఎయిర్‌పోర్టు రాజకీయం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి



అధికార, ప్రతిపక్షాల ఎత్తుకు పైఎత్తుల నడుమ ఎయిర్‌పోర్టు రాజకీయం సాగుతోంది. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఇటీవల సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన విషయం విధితమే. దీనికి 2019లోనే అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని,వైసిపి ఆ పేరుతో ప్రస్తుతం ప్రలిజల్ని హేలన చేయడం సరికాదని జిల్లాకు చెందిన టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్‌గజపతిరాజు సహా ఆ పార్టీనాయకులంతా విమర్శలు చేశారు. అప్పటికి టిడిపి అనుమతులు తెచ్చుకోలేదని, భూసేకరణ కూడా చేయలేదని, ఇవన్నీ అప్పట్లో జరిగి ఉంటే నిర్మాణ పనులు ఎందుకు చేపట్టలేదని జిల్లాకు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ, వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు తిప్పికొట్టారు. చివరకు శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన సిఎం కూడా ఇదే చెప్పారు. కానీ, ఇటువంటి రాజకీయాలు ఆయా పార్టీల మెప్పు కొరకు, ప్రజల దృష్టి మళ్లించడానికి, వాస్తవాలను కప్పిపుచ్చడానికి తప్ప ఇంకెందుకూ పనికిరావని జనం చర్చించుకుంటున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. వైసిపి నాయకులు అన్నట్టుగానే భూసేకరణ పూర్తికాకముందే అప్పటి సిఎం చంద్రబాబు ఎన్నికల్లో లబ్ధికోసం హడావుడి చేశారు. కానీ, ఇప్పుడు వైసిపి చేసిందేమిటి? నాలుగేళ్లపాటు ఎందుకు తాత్సారం చేశారు? చిత్తశుద్ధి ఉంటే ఇంత సమయం పట్టేదా? చంద్రబాబు మాదిరిగా ఎన్నికలు దగ్గరపడినంత వరకు ఎయిర్‌పోర్టు గుర్తుకు రాలేదా? అని జనం చర్చించుకుంటున్నారు. వాస్తవానికి తమకు పునరావాసం కల్పించాలంటూ నిర్వాసితులు నెత్తీనోరు కొట్టుకున్నంత వరకు ప్రభుత్వం ఆర్అండ్ఆర్ విడుదల చేయలేదు. ఈ మాటకొస్తే... ఎయిర్‌పోర్టు ప్రతిపాదన మొదలుకుని, భూసేకరణ, నష్టపరిహారం, పునరావాసం తదితర అంశాలపై ఇటు వైసిపి, అటు టిడిపి 'ఏ ఎండకు ఆ గొడుగు' అన్న చందంగానే వ్యవహరించాయి. చివరకు మొరుగైన నష్టపరిహారం, పునరావాసం కోసం ఆ సమయంలో సిపిఎం తదితర వామపక్ష పార్టీలు, రైత సంఘం ఆధ్వర్యాన చేపట్టిన పోరాటంలో నాయకులు, నిర్వాసితులపట్ల ఒకింతకర్కశంగానే వ్యవహరించాయి. పుట్టిపెరిగిన ఊళ్లు, తాతతండ్రుల నాటి భూములు త్యాగం చేసినవారికి న్యాయం చేయాలని కోరిన నాయకులపై అక్రమ కేసులు బనాయించి, నిన్నమొన్నటి వరకు కోర్టుల చుట్టూ తిప్పాయి. ఇప్పటికీ ఎమర్జన్సీ తరహా రోజులు భోగాపురం ప్రాంతవాసులు కళ్లముందు కదిలాడుతు న్నాయి. ఈ రెండు పార్టీలూ నిర్వాసితులపైనా, వారికి అండగా నిలిచిన నాయకులపైనా ఒకే విధంగా వ్యవహరించాయి. ఈ విషయంలో టిడిపి, వైసిపి అన్న తేడా లేనే లేదు. మరో విషయమైమంటే నేటి వైసిపి ప్రభుత్వంగానే, నాటి టిడిపి ప్రభుత్వంగానీ ఎయిర్‌పోర్టుతో విజయనగరం జిల్లా స్థితిగతులు, రూపురేఖలు మారిపోతాయని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇబ్బుడిముబ్బిడిగా వచ్చేస్తాయని నమ్మబలికాయి. కానీ, ఎలాంటి ఉద్యోగాలు వస్తాయి? అవి ఎవరిని వరిస్తాయి? అని జనం ప్రశ్నిస్తున్నారు. భోగాపురం ప్రాంతం వరకు రూపురేఖలైతే కార్పొరేట్ శక్తుల హడావుడితో మారిపోవచ్చు. కానీ, ఎయిర్‌పోర్టులో ఉద్యోగాలు ఇంజినీరింగ్ చదువులతో ముడిపడి ఉంటాయి. పోనీ ఈ ప్రాంతంలోనే అటువంటి విద్యార్హతవారు ఉన్నారనుకుంటే వారికేమైై రిజర్వుచేస్తారా? అన్న ప్రశ్నలు తలెత్తుతాయి. భోగాపురం ప్రాంతంలో కొంతమేరకు హోటళ్లు, టీ, టిఫిన్ దుకాణాలు ఏర్పాటు కావచ్చు. కానీ, ఆ దరిదాపుల్లో పేదలకు స్థలాలు లేవు. ఇప్పటికే బడాపెట్టుబడిదారులు, ధనవంతులు స్థలాలు ఇబ్బడి ముబ్బడిగా కొనుగోలు చేశారు. కాబట్టి ఇవి కూడా తిరిగి కార్పొరేట్, పెట్టుబడిదారులే ఏర్పాటు చేస్తారు. అందులో పనులు మాత్రమే దొరికే అవకాశం ఉంది. ట్రాన్స్‌పోర్టు రంగం కొంతమేర పెరిగేందుకు అవకాశం ఉన్నప్పటికీ, వాటి అందుకునే శక్తి స్థానికులకు కల్పించకుండా అందులోనూ ఎదిగే అవకాశం లేదు. కాబట్టి కళ్లముందు ఆకాశ హార్మ్యాలు కనిపించడం తప్ప కేవలం ఎయిర్‌పోర్టు వల్లే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆశించడం ఎండమావి కోసం ఎదురు చూసినట్టేనని జనం చర్చిస్తున్నారు. పర్యాటకుల రాకపోకలు, హోటళ్ల ఏర్పాటు, రవాణా రంగంలో అభివృద్ధి వల్ల పరిమితమైన అవకాశాలు మాత్రం లభ్యమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అధికార ప్రతిపక్షాలు జిల్లాలో 80శాతం ప్రజానీకం ఆధారపడిన వ్యవసాయ రంగంపైన, అత్యంత వెనుకబాటుగావున్న పారిశ్రామిక రంగంపైనా దృష్టిపెట్టాలని జనం కోరుతున్నారు.

సత్తాచాటిన టెన్త్ విద్యార్థులు

జిల్లా వ్యాప్తంగా శనివారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.

గజపతినగరం : మండలంలోని హర్షవర్ధన్ హై స్కూల్‌కు చెందిన ప్రణతి 587, గంగ చోళ్ల పెంట జెడ్‌పి హైస్కూల్‌కు చెందిన పతివాడ ఆకాష్ 584, సాయి గౌతమ్ స్కూల్ ఎన్.కౌశిక్ 581మార్కులతో మొదటి, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలకు చెందిన బూరి ప్రవీణ్ కుమార్ 576, మరుపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన సి.హెచ్ మల్లికార్జున నాయుడు 573 మార్కులు సాధించారు. హర్షవర్ధన పాఠశాలలో 33మంది విద్యార్థులకు అందరూ ఉత్తీర్ణులయ్యారు. 550కు పైగా 12 మంది విద్యార్థులు సాధించారు. 19 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ ప్రదీప్‌కుమార్ అభినందించారు.

గ్లోబల్ ప్రైవేట్ స్కూల్ సత్తా

రామభద్రపురం : పదో తరగతి ఫలితాల్లో గ్లోబల్ ప్రైవేట్ స్కూల్ సత్తా చాటింది. ఈ ఏడది 26 మంది పరీక్షలు రాయగా 25 మంది పాసై 96.15 ఉత్తీర్ణత శాతాన్ని సాధించడంతో పాటు సిహెచ్ రిషిత అత్యధికంగా 585, చైతన్య 581, సాయిలిఖిత 575 మార్కులు సాధించి మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 439 మంది పరీక్షలు రాయగా 326 మంది పాసయ్యారు. 113 మంది ఫెయిలయ్యారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు 74.26 ఉత్తీర్ణత సాధించాయి. కొటక్కి జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన ప్రవల్లిక 562, హైమ 559 మార్కులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎంఇఒ తిరుమల ప్రసాద్ అభినందనలు తెలిపారు

బాడంగి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 147 మంది పరీక్షలు రాయగా 89 ఉత్తీర్ణత సాధించారు. రాజాన సుధీర్ 559 మార్కులు, హిరణ్మయి 557 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాథరావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

గుర్ల : పదోవతరగతి ఫలితాల్లో పాలవలస జెడ్‌పి హైస్కూల్ విద్యార్థిని పొట్నూరు నిహారిక 557 మార్కులు సాధించి మండలం లో ప్రథమ స్థాయిలో నిలిచింది. మండల స్థాయిలో గ్రామానికి, హైస్కూలుకి గుర్తింపు తేవడంతో నిహారికను గ్రామ పెద్దలు స్కూల్ సిబ్బంది అభినందించారు.

భోగాపురం: మండలంలోని పదో తరగతి ఫలితాలలో భోగాపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు టాప్‌లో నిలిచారు. మండలంలోని 9 హైస్కూల్, కేజీబీవీ, మోడల్ స్కూల్, 3 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. 753 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 431 మంది పాసయ్యారు. మోడల్ స్కూల్ విద్యార్థులు 97 మందికి 95 మంది పాసయ్యారు. ఎం. యశస్విని 580 మార్కులతో మండలం టాపర్‌గా నిలిచింది. రెండో స్థానంలో కూడా 570 మార్కులతో మోడల్ స్కూల్ విద్యార్థి బి. గౌతం ఉత్తీర్ణత సాధించాడు. ప్రిన్సిపల్ సి.పార్వతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. మండలంలో ఉన్న 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి 694 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 384 పాస్ కాగా 310 మంది ఫెయిల్ అయ్యారు. 55.3 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా మహారాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 68కి 15 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

హర్షవర్ధన్(592)

పల్లవి విద్యా మందిర్ ప్రతిభ

విజయనగరంటౌన్: పల్లవి విద్యా మందిర్ స్కూల్ విద్యార్థి టి.హర్ష వర్ధన్ 592 మార్కులు సాధించాడు. ఆర్.కీర్తి 585, కె.బిల్లి మేఘన 581 మార్కులు సాధించారు. మొత్తం 39మంది విద్యార్థులు పరీక్షకు హాజరు 19 మంది 500 మార్కులకు పైగా, 10 మందికి 550 మార్కులపైగా ఆచ్చాయి. మరో ఆరుగురు 570 మార్కులకు పైగా సాధించారు. విద్యార్థులను పల్లవి విద్యామందిర్ స్కూల్ కరస్పాండెంట్ శేఖర్, హెచ్ఎం అప్పారావు అభినందించారు.

న్యూసెంట్రల్ స్కూల అద్భుత ఫలితాలు

బాలాజీనగర్‌లోగల న్యూసెంట్రల్ స్కూల్ అద్భుత ఫలితాలు సాధించింది. జానా లహరి 585, ప్రియా మాధురి 580 మార్కులు సాధించారు. 550 మార్కులు సాధించిన వారు 13మంది ఉండగా 500 మార్కులు సాధించిన వారు 37 మంది ఉన్నారు. మొత్తంలో 68 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ప్రతి ఏటా మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల ఆనందంగా ఉందని స్కూల్ కరస్పాండెంట్ సిహెచ్ రవితేజ చెప్పారు విజయం సాధించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ రవితేజ

ఎల్ కోటలో 411 మంది ఉత్తీర్ణత

లక్కవరపుకోట: మండలంలోని వివిధ పాఠశాలల్లో చదివిన 481 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా వారిలో 411 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూల్లో 82 మంది విద్యార్థులకు 81 మంది ఉత్తీర్ణత చెందగా జీవనకుమార్ 568 మార్కులతో పాఠశాలకు మొదటి స్థానంలో నిలిచాడు. గొల్జాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 72 మందికి 60 మంది ఉత్తీర్ణత పొంది పి. స్మృతి 572 మార్కులతో పాఠశాలకే కాకుండా మండలానికి మొదటి స్థానంలో నిలిచింది. చందులూరు పాఠశాల నుండి 36 మందికి గాను 32 ఉత్తీర్ణత చెంది 532 మార్కులతో గండి ఝాన్సీ ఆ పాఠశాలకు మొదటి స్థానంలోనూ కొట్యాడ స్కూల్లో 62 మందికి 54 మంది ఉత్తీర్ణత పొంది ఎన్ లక్ష్మి 564 మార్కులతో ఆ పాఠశాలకు మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎంపిపి గేదెల శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని 85.45 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పదో తరగతి పరీక్షలలో 70 శాతం ఉత్తీర్ణత

డెంకాడ: మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 70 శాతం ఉత్తీర్ణత సాధించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ స్వరూప

గురజాడ విద్యాసంస్థల ప్రతిభ

గురజాడ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. 76మంది పరీక్షలు రాయగా 570 మార్కులు దాటిన విద్యార్థులు 5 గురు, 560 దాటిన వారు 8 మంది, 550 దాటిన వారు 14 మంది ఉన్నారు. అత్యధికంగా 589 మార్కులు బి. షౌన్, 586 ఎం.ఎం.కౌశిక్, 584 ఎ.ప్రవలిక, 577 జి.భార్గవ సాయి, 571 మార్కులు పి.యస్విన్ సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎం.స్వరూప, ప్రధానోపాధ్యాయులు పి.శేఖర్ అభినందించారు.

ఎయిమ్ విద్యార్థుల సత్తా

నగరంలోని ఎయిమ్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా పి.ప్రవల్లిక 586, ఎస్.జ్ఞాన స్నిగ్ధ 575, బి.తరుణ్‌సాయి 574, పి.నితీష్ 572 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ కడగల ఆనంద్‌కుమార్, ఎఒ బాలాజీ, ఉరేష్‌కుమార్ అభినందించారు.

ఆదిత్య స్కూలులో: ఆదిత్య స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. వానపల్లి వివేకానంద 574 మార్కులు సాధించాడు. 24 మంది విద్యార్థులు హాజరై 98 శాతం ఫలితాలు సాధించారు. టి.జ్యోతి స్వరూప్ 555 మార్కులు,హిదయతుల్లా 551 మార్కులు, 550 మార్కులు దాటి ముగ్గురు విద్యార్థులు 500 మార్కులు దాటిన మరో 8 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ కల్యాణి నాయుడు, కరస్పాండెంట్ ఉమా నాయుడు అభినందించారు.

చాణక్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

చాణక్య పాఠశాలకు చెందిన నారా అక్షయ 592 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. 583 మార్కులతో కుమారి వాడపల్లి మహతి ద్వితీయ స్థానం, 580 మార్కులతో మంత్రి లిఖిత తృతీయస్థానం సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎన్‌వి లక్ష్మి, ప్రిన్సిపాల్ చక్రపాణి, ఎఒ కార్తిక్ అభినందించారు.

ఫోర్ట్‌సిటీ విజయకేతనం

ఫోర్ట్‌సిటీ పాఠశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణతతో విజయకేతనం ఎగురవేశారు. పరీక్షకు హాజరైన 148 మంది విద్యార్థులతో టి.ప్రీతి 589 మార్కులు సాధించింది. ఇందులో 580 ఎక్కువ మార్కులు పొందించిన విద్యార్థులు 9 మంది, 540 మార్కుల కంటే ఎక్కువ 55మంది సాధించారు. 145 మంది ప్రథమ స్థానంలోను, ముగ్గురు ద్వితీయ స్థానంలోను నిలిచారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ కెవిపి రాజు, వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ ఖాన్, డైరెక్టర్ మధు అశోక్, నీలిమ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ప్రీతిని అభినంది స్తున్న పాఠశాల చైర్మన్ రాజు

కేజీబీవీ మోపాడలో 36 మందికి గాను 36 మంది పాసై శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూల్ అక్కివరంలో చదివిన విద్యార్థిని గుండు తనూజ 564 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. గుణుపూర్ పేట స్కూలుకు చెందిన రెడ్డి హారిని 559 మార్కులతో రెండో స్థానం, అక్కివరం ఏపీ మోడల్ స్కూల్ చెందిన మహంతి రాధిక 556 మార్కులతో మూడో స్థానం సాధించారు.

జామి: మండలంలోని పదో తరగతి పరీక్షల్లో 609 మందికి 553 మంది ఉత్తీర్ణత సాధించారు. కుమరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రెడ్డి తరుణ్ తేజ 587 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. మండలంలో ఈ ఏడాది అలమండ బాలికల ఉన్నత పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధించి ముందంజలో నిలిచింది. జామి హైస్కూల్ 82.5శాతం, విజినిగిరి 88.88 శాతం, కూమరాం 92.86, ఆలమండ బాలురు 87.5 శాతం, కెజిబివి 93.02 శాతం, లోట్లపల్లి 76.92 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

కొత్తవలస: పదో తరగతి ఫలితాల్లో ఆడపిల్లలు అగ్రస్థానంలో నిలిచారు. కంటకాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో 33 మంది పరీక్షలకు హాజరు కాగా 22 మంది ఉత్తీర్ణత సాధించారు. వియ్యంపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 96 మందికి గాను 62మంది, మోడల్ స్కూల్లో 99 మందికి గాను 95 మంది, దెందేరు హైస్కూల్లో 56 మందికి 41 మంది, కొత్తవలస జిల్లా పరిషత్ హై స్కూల్ 135 మందికి 83 మంది, కస్తూర్బా పాఠశాలలో 40 మందికి 37 మంది, వియ్యంపేట ఏపిఎస్‌ఆర్‌ఎస్ 78 మందికి 66, కొత్తవలస ఏపి రెసిడెన్సీ పాఠశాలలో 37 మందికి 36 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీదేవి దేవి విద్యానికేతన్‌లో ముగ్గురు హాజరు కాగా ముగ్గురు ఫెయిలయ్యారు. దేవాడలో అమరావతి పాఠశాలలో 14 మందికి 13 మంది, సూర్యోదయ హైస్కూల్లో 35 మందికి 35 మంది, జ్ఞానోదయ ఆర్‌సిఎం హైస్కూల్‌లో 23 మందికి 22 మంది, జేబీవీఎం హైస్కూల్ 76 మందికి 72 మంది, సెయింట్ ఆన్స్ ఈఎం హైస్కూల్లో 138 మందికి 135 మంది, బిఎస్‌ఎంహెచ్ ఎస్ మంగలపాలెం 12మందికి 12 మంది ఉత్తీర్ణత సాధించారు. సెండ్ జార్జ్ హైస్కూల్లో 21 మందికి 21 మంది, వైజయంతి హైస్కూల్లో 11 మందికి 10 మంది, ఎస్ వి విద్య హైస్కూల్లో 11 మందికి 11 మంది, రవీంద్ర భారతి హైస్కూల్లో 36 మందికి 35 మంది, గాయత్రి విద్యా మందిర్ లో 9 మందికి 8 మంది, కౌమది హైస్కూల్లో 12 మందికి 10 మంది ఉత్తీర్ణత సాధించారు.

మెరక ముడిదాం: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని గర్భాం ఆదర్శ పాఠశాల 98 శాతం ఉత్తీర్ణత సాధించింది. పాఠశాల నుండి 100 విద్యార్థులు పరీక్ష రాయగా 98 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 583మార్కులతో మండలం మొదటి స్థానంలో వై. సాయి స్ఫూర్తి నిలువగా, 579మార్కులతో ఎం. లలితా రాణి పాఠశాలలో ద్వితీయ స్థానం, 571 మార్కులతో తాడేలా బ్రాహ్మణి పాఠశాల తృతీయ స్థానం సాధించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ తెలిపారు. 550మార్కులకు పైగా సాధించిన వారు 11 మంది ఉన్నారన్నారు.

పదిలో మండల టాపర్‌గా శిరీష

రేగిడి: మండలం అంబకండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పల్లి శిరీష 10వ తరగతి ఫలితాల్లో 581 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. అలాగే ఉంగరాడమెట్ట గురుకుల పాఠశాలలో చదివిన అలికాన రామచరణ్ 571 మార్కులు సాధించగా, ముడిదాన నిరంజన్ 553, బూరాడ పవన్ 546 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ బుచ్చిరాజు తెలిపారు. సంకిలి, రేగిడి, లక్ష్మిపురం, అంబాడ వెంకటాపురం పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 527 మంది హాజరు కాగా, 128 మంది ఫెయిల్ అయ్యారని ఎంఇఒ వరప్రసాదరావు తెలిపారు.

పి.శిరీష(581)

81 శాతం ఉత్తీర్ణత

మెంటాడ: మండలం మొత్తం 81.32 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 12 హై స్కూల్స్ లలో 471 మందికి 383 పాస్ అవ్వగా 88 మంది ఫెయిల్ అయ్యారు. మండలంలో చల్లపేట హైస్కూల్‌కు చెందిన చింత శివ 584 మార్కులతో ప్రథమ స్థానం, మెంటాడ హైస్కూల్‌కు చెందిన కొల్లూరు కళ్యాణ్ 583 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. జిటిపేట హైస్కూల్ 90.32 శాతంతో ప్రథమ స్థానంలో నిలువగా ఆంధ్ర ఆశ్రమ పాఠశాల 60 శాతంతో చివర వరుసలో నిలిచింది.

తెర్లాం : మండలంలో 646 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 474 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ జె. త్రినాధ రావు తెలిపారు. వీరిలో డి.శృతి 575, బి. శ్రావణి 575 మార్కులతో ప్రథమ స్థానం ఎన్.ఈశ్వర వైకుంట నారాయణ్ 569 మార్కులతో ద్వితీయ స్థానం, బి.గిరిజ 568 మార్కులతో తృతీయ స్థానం సాధించారన్నారు.

సిద్ధార్థ విద్యార్థుల సత్తా

చీపురుపల్లి: పట్టణంలో సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు ఫలితాల్లో సత్తా చాటారు. సరిది తులసి 586, ఐ.తనుష్ 568 మార్కులు సాధించారు. 31 మంది హాజరు కాగా 30 మంది పాసయ్యారని ప్రిన్సిపాల్ సువ్వాడ అప్పలనాయుడు తెలిపారు. ఈ పరీక్షలలో 500కు పైగా 11మంది విద్యార్థులు సాధించారన్నారు. వీరికి ఆయన అభినందనలు తెలిపారు.

తులసిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

మండల టాప్ 'ఆదర్శ పాఠశాల'

అభ్యుదయ విద్యార్థులు విజయకేతనం

బొబ్బిలి : పదో తరగతి ఫలితాల్లో అభ్యుదయ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. అభ్యుదయలో చదువుతున్న విద్యార్థులలో ఎం.ఉషాగీతికా 592 మార్కులు, డి.ప్రసన్నకుమారి 591, జి.శ్రావణి 591, వి.నీరజ 590 మార్కులు సాదించి విజయకేతనం ఎగురవేశారు. 580 మార్కులు దాటి 22 మంది సాదించి ప్రతిభ కనబరిచారు. గణితంలో 100కి100 మార్కులు 17మంది విద్యార్థులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ మర్రాపు కూర్మినాయుడు(నాని), ప్రిన్సిపాల్ చింతా శారద అభినందించారు.



ఉషాగీతికా(592)

శ్రీచైతన్య విద్యా నికేతన్ విద్యార్థులు ప్రతిభ

పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విద్యా నికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో చదువుతున్న ఎం.ప్రియతమ్ కుమార్ 576 మార్కులు సాదించి ప్రతిభ కనబరిచారు. 23మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాదించి శత శాతం ఉత్తీర్ణత అయ్యారు. 18మంది విద్యార్థులు 400మార్కులు దాటి సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎల్.గౌరీశంకర్, సెక్రటరీ డి.పద్మ, వ్యవస్థాపకులు డి.నారాయణరావు అభినందించారు.

శ్వేతాచలపతి విద్యార్థులు జయభేరి

పదో తరగతి ఫలితాల్లో శ్వేతా చలపతి సంస్థానం ఇంగ్లీషు పాఠశాల విద్యార్థులు జయభేరి మోగించారు. పాఠశాలలో చదువుతున్న పి.షర్మిల 589 మార్కులు సాదించింది. 40మంది విద్యార్థులు 500మార్కులకు పైగా సాధించారు. 58మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 58 మంది పాసై శత శాతం ఉత్తీర్ణత సాధించారు. జయభేరి మోగించిన విద్యార్థులను చైర్మన్ బేబినాయన, ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ జార్జ్ అభినందించారు.

షర్మిలను అభినందిస్తున్న ప్రిన్సిపల్

విజేత విద్యార్థులు ప్రతిభ

పదో తరగతి ఫలితాల్లో విజేత స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వై. శ్రావణి 560, ఆర్.సరస్వతి 560, ఎల్.లోహిత 559, పి.ఊర్మిల 549, ఎన్. భవానీ 538, ఎస్.పవిత్ర 536, కె. రోహిత్ 534మార్కులు సాదించి ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ రౌతు వాసుదేవరావు, యాజమాన్య ప్రతినిధి చిన్న, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

బొబ్బిలి: టెన్త్ ఫలితాల్లో గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎల్.షణ్ముఖరావు 586, బివి సిద్ధార్థ 582, వి.శరత్ కుమార్ 582, బి.జనార్ధనరావు 581, జి.రాజా 581, సిహెచ్ జగదీష్ 580 మార్కులు సాదించి ప్రతిభ కనబరిచారు. 580మార్కులకు పైగా ఆరుగురు, 550 నుంచి 579 మార్కులు 25మంది, 500 నుంచి 549 మార్కులు 25మంది, 500మార్కులు దాటి 23మంది విద్యార్థులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రఘునాథ్ తెలిపారు. శ్రీపొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కె. పవన్ కుమార్ 583, వి.మానస 574, పి.లహరి 548, ఎం.లోకేష్ 528, వై. మౌళి 528, కె. హాలిన్ కుమార్ 519 మార్కులు సాదించినట్లు ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసరావు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రఘునాథ్, హెచ్ఎం శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



షణ్ముకరావు(586)

వేపాడ: మండలంలోని 467 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయగా 222 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థి 583 మార్కులు సాధించింది.

సూర్య విద్యాలయ విద్యార్థులు జయకేతనం

బొబ్బిలి రూరల్: పది ఫలితాల్లో సూర్య విద్యాలయ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. పాఠశాల నుంచి 23మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 21మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రియాంక 573, బి.యామిని 563, బి.మానస 545మార్కులు సాదించి ప్రతిభ కనబరిచారు. 500మార్కులు దాటి 10మంది సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

రెసిడెన్షియల్ పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత

రెసిడెన్షియల్ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ సి.హెచ్ లక్షణరావు తెపారు. బొబ్బిలి పట్టణంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో (బాలుర) 79 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 79 మంది ఉత్తీర్ణత సాధించారని వారిలో పట్టణం, మండలోనే యల్. సన్ముముఖ రావు 586 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడని తెలిపారు. కోమటిపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో 73 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవ్వగా 73 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. గొల్లపల్లి వేణుగోపాల్ పాఠశాలలో చదువుతున్న కె.ప్రసన్న కుమార్ 583 మార్కులతో ద్వితీయ స్థానంలోను, మెట్టవలస జిల్లాపరిషత్ పాఠశాలలో చదువుతున్న ఏ.వివేక్ 575 మార్కులతో తృతీయ స్థానంలోను ఉత్తీర్ణత సాధించారని మొత్తంగా మండలంలో 11 పాఠశాలలు పట్టణంలో ఆరు పాఠశాలల్లో 997 విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 714 ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు

రామన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ

శృంగవరపుకోట: శనివారం విడుదలైన పదో తరగతి ఫలితాలలో పట్టణంలోని రామన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనపరిచారని కరస్పాండెంట్ ఎల్ విజయలక్ష్మి తెలిపారు. 31 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో పాసవగా 550 మార్కులు దాటిన విద్యార్థులు 14 మంది, 500 మార్కులు దాటి 25 మంది విద్యార్థులు పాసయ్యారని తెలిపారు.

ధర్మవరం విద్యార్థుల విజయకేతనం

మండలంలో గల ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో మిడతాన లిఖిత 569 మార్కులు, కరగాన జాహ్నవి 565 మార్కులు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం బి. లక్ష్మి తెలిపారు. 500 మార్కులు దాటి 9 మంది విద్యార్థులుండగా కరగాన జాహ్నవి సాంఘిక శాస్త్రంలో 100/100 మార్కులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

పది పరీక్షల ఫలితాల్లో 76శాతం ఉత్తీర్ణత

నెల్లిమర్ల: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 76శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ అంబళ్ళ కృష్ణారావు తెలిపారు. స్థానిక రెల్లి వీధి బాలికొన్నత పాఠశాలలో 88మంది పరీక్ష రాయగా 61మంది పాసయ్యారు. పి. జ్యోత్స్న 582 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. బిసి గురుకులంలో 79 మందికి 75 మంది పాసయ్యారు. బెల్లాన రేష్మ, డి. మధుర వాణి 580 మార్కులతో ముందు నిలిచారు. సతివాడ మోడల్ స్కూల్ నుంచి 100మందికి 98మంది పాసయ్యారు. ఎం. అశ్రిత 580, ఎస్. దిలీప్ కుమార్ 578 మార్కులు సాధించారు.

పి. జ్యోత్స్న(582)

నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం

పదో తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక నారాయణాస్ కేంబ్రిడ్జ్ పాఠశాలకు చెందిన అమర ప్రమోద్ 592 మార్కులు, అమర శ్రీదీక్షిత 591 మార్కులు సాదించారు. పాఠశాలలో చదివిని విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించారు. వీరిని నారాయణ పాఠశాలల ఏ.జి.యం.శివరాం, ప్రిన్సిపాల్, రీజనల్ ఇంచార్జ్ కె.రవికుమార్, పాఠశాల ఏ.జి.యం. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

ప్రమోద్(592)

టెన్త్ ఫలితాల్లో అభ్యాస్ ప్రభంజనం

గరివిడి: పదో తరగతి పరీక్షా ఫలితాలలో అభ్యాస స్కూల్ విద్యార్థులు తమ సత్తాను చాటారు. ఐ.నిహారిక 590, ఎం. నిషిత 587, ఎం.భువనకృతి 581, ఎస్. భవ్య సంహిత 581, సి హెచ్. సాయి సాత్విక581 మార్కులు సాధించారు. పరీక్షకు 76 మంది విద్యార్థులు హాజరుగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను స్కూల్ చైర్మన్ ఎ.సుధీర్ అభినందించారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి పి. రామారావు, డైరెక్టర్ రాజేష్, జి. నరసింగరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నిహారిక(590)

ఇంపెక్స్ పై చర్యలు తీసుకోవాలి

బొబ్బిలి: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమను మూసివేసి కార్మికులను రోడ్డుపై నెట్టేసిన ఇంపెక్స్ ఫెర్రో పరిశ్రమ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, గ్రోత్ సెంటర్ యూనియన్ అధ్యక్షులు ఎస్.గోపాలం అన్నారు. సిఐటియు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంపెక్స్ పరిశ్రమను యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా మూసివేసి కార్మికులకు ఉపాధి లేకుండా చేసిందన్నారు. కార్మిక శాఖాధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ చెప్పకుండా మూసివేయడం అన్యాయ మన్నారు. కార్మిక సంఘాల వల్లనే పరిశ్రమలు మూత పడుతున్నాయని చెప్పిన ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఇంపెక్స్ పరిశ్రమలో యూనియన్ లేకపోయిన ఎందుకు మూత పడిందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలతోనే పరిశ్రమలు మూత పడుతున్నాయని ఆరోపించారు. ఇంపెక్స్ పరిశ్రమ తెరిచిన సమయంలో పాత కార్మికులను పనిలోకి తీసుకోవాలని పోరాటం చేస్తే అక్రమ కేసులు పెట్టి 69 మందిని సెంట్రల్ జైల్లో పెట్టిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్మికులకు అన్యాయం చేసిన వైసిపికు ప్రజలు, కార్మికులు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. పరిశ్రమ మూత పడిన కారణంగా రోడ్డుపై పడిన కార్మికులను ఆదుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమను మూసివేసిన యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో కార్మికులు పక్షాన న్యాయ పోరాటం చేస్తామన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

భోగాపురం: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా వేసవిలో చర్యలు చేపట్టాలని ఎంపిపి ఉప్పాడ అనూష అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో క్రాస్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. మండలంలో 645 చేతి పంపు బోర్లు ఉన్నాయని వాటన్నింటినీ పరిశీలించి ఎటువంటి మరమ్మతులు ఉన్న బాగు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బంగారయ్య, వైసిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ హేమంత్ కుమార్, ఎపిఎం రమణ, ఎపిఒ ఆదిబాబు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మైలపల్లి నరసింహులు, పాల్గొన్నారు.

సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి

మండలంలోని పలు సమస్యలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వినతి పత్రాలు అందజేశామని భోగాపురం ఎంపిపి ఉప్పాడ అనూష తెలిపారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2014 నుంచి నేటి వరకు సొంత స్థలాలలో ఇల్లు నిర్మించుకున్న 986 కుటుంబాలకు బిల్లులు మంజూరు చేయాలని, ముక్కాం సముద్ర తీరం కోతకు గురవుతుందని రక్షణ కూడా నిర్మించాలని, ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని వినతి ఇచ్చామని తెలిపారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

బొబ్బిలి: కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యమని పిసిసి మెంబరు ముచ్చల శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'చేయి కలుపుదాం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధాని అయిన వెంటనే తొలి సంతకం ప్రత్యేక హోదాపై పెడతారన్నారు. గ్యాస్ ధరలు తగ్గింపు, రైతులకు రుణమాఫీలు చేస్తారని చెప్పారు. ప్రస్తుతం బిజెపి ప్రధాని మోడీ కార్పొరేట్ల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు.

అభివృద్ధి చేతకాని వైసిపి

భోగాపురం: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడం చేతకాని వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందని నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని నందిగాం, రావాడ, ముంజేరు గ్రామాల్లో ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందని, నిత్యవసరాలు ఆకాశాన్ని అంటుతున్నాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు లేవని, అబివృద్ధి పేరుతో గతంలో శంకుస్థాపనలు చేసిన వాటిని మరలా తిరిగి చేస్తున్నారని విమర్శించారు. భోగాపురంలో విమానాశ్రయమే అక్కర్లేదన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా విమానాశ్రయానికి శంకుస్థాపన చేశారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షులు తోగుల్ రెడ్డి, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలి

మెంటాడ : టిడిపి హయాంలో గిరిజన ప్రాంతాలు కొంతమేరకు అభివృద్ధి చెందాయని, మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే గిరిజనాభివృద్ధి సాధ్యపడుతుందని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం కూనేరు పంచాయితీలో కూనేరు, తిమిరివలస, రెగులపాడు, పెదపాడు, దిగువమిర్తివలస, ఎగువమిర్తివలస గిరిజన గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపికి చెందిన వార్డు మెంబర్లు గంట్యాడ ఈశ్వరమ్మ, కిరసాన సోమయ్య, బిజెపి నుంచి డర్రు సత్యం టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు, గెద్ద అన్నవరం, రెడ్డి ఆదినారాయణ, డర్రు అనిల్ కుమార్, డర్రు సత్యవతి, ఎస్.గరునాయుడు, టి.తిరుపతి, నాగరాజు, రామలింగేశ్వర రావు పాల్గొన్నారు.

సఖీ గ్రూపుల సమావేశం

నెల్లిమర్ల: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం మండల ప్రత్యేకాధికారి ఎస్.వి.రమణమూర్తి అధ్యక్షతన కన్వర్జెన్సీ మీటింగ్, సఖీ గ్రూప్‌ల సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా జరుగుతున్న పనులపై ఆరా తీశారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ జి.గిరిబాల తదితరులు పాల్గొన్నారు.

రేగిడి : జగనన్న ఇంటి నిర్మాణాలు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి పెంటోజీరావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లుతో సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ గన్నవరపు కాశీ విశ్వనాధరావు ఉన్నారు.

వేపాడ: మండల పరిషత్‌లో శనివారం మండల ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో సఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి గ్రూప్ సభ్యులు చేపట్టవలసిన విధులు గురించి వివరించారు. ఎంపిడిఒ పట్నాయక్ పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిం చిన హౌసింగ్ డే కార్యక్ర మంలో ఎంపిపి సత్య వంతుడు మాట్లా డుతూ జగనన్న కాలనీ ల్లో నిర్మాణాలు వేగ వంతం చేయాల అధికా రులను ఆదేశించారు.

చోరీ కేసులో ఒకరు అరెస్టు

బాడంగి : స్థానిక రామమందిరం వెనుక నివాసం ఉంటున్న బొమ్మి వెంకటరమణ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన బొబ్బిలి మండలం రంగరాయపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి ప్రసాద్‌ను శనివారం అరెస్టు చేశామని ఎస్ఐ జయంతి తెలిపారు. ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడి ఇత్తడి సామానులు దొంగిలించుకుపోతున్న పాత నేరస్తుడైన అతన్ని అదుపులోకి తీసుకుని చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. సదరు వ్యక్తిని రిమాండ్ నిమిత్తం బొబ్బిలి ఎజెఎఫ్‌సిఎం కోర్టుకు తరలించామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ కొండలరావు, హెచ్‌సి ఉమా, కాని స్టేబుల్స్ ఉన్నారు.

జెఎల్‌ఎం కుటుంబాన్ని ఆదుకోవాలి : సిఐటియు

నెల్లిమర్ల: బూరాడ పేటలో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన లైన్ మేన్ శివ కిషోర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మృతుడు శివ కిషోర్ విధులు నిర్వర్తిస్తూ ప్రమాదంలో మృతి చెండంతో తన కుటుంబం రోడ్డున పడకుండా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ఇవ్వడంతో బాటు ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

జనసేన కార్యాలయానికి నేడు శంకుస్థాపన

భోగాపురం: మండలంలోని భోగాపురం జాతీయ రహదారిని ఆనుకొని అపర్ణ హోటల్ సమీపంలో ఆదివారం ఉదయం జనసేన కార్యాలయానికి శంకుస్థాపన చేయనున్నట్లు నియోజకవర్గ నాయకులు లోకం నాగ మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న జనసేన నాయకులు, వీర మహిళలు హాజరు కావాలని కోరారు.

Summons Under Order V Rule 20 CPC

In the Court of the Principal Junior Civil Judge at Tanuku

O.S. No. 460 of 2022

Between:
Nallimilli Suryanarayana Reddy ...*Plaintiff*

AND

Adapaka Srinu ...*Defendant*

To:
Defendant: Adapaka Srinu, S/o Pydiraju, Male, Hindu, aged 41 years, Employee in Electrical Dept., A3-306, Dolphin Heights, Dasannapeta, Vizianagaram Mandal, Vizianagaram District - 535002, Vizianagaram JCJC.

Whereas the PLAINTIFF has instituted a suit against you for recovery of amount. You are hereby summoned to appear in this Court in person or by a pleader duly instructed, and able to answer all material questions relating to the suit, or who shall be accompanied by some person able to answer all such questions, **on the 17th Day of May, 2023 at 10 O' Clock** to answer the claim and as the day fixed for your appearance is appoined for the final disposal of the suit, you must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the suit be heard and determined in your absence. As you are intentionally evading receipt of summons from the Hon'ble Court, hence this publication.

RAYAPROLU RAJA KIRAN
R.A.BEGUM
Advocates, Tanuku
Cell: 8341437279

Tanuku
03-05-2023